కర్నూలు । నంద్యాల
వార్త
28 డిసెంబర్ , 2023 గురువారం పేజీలు 4

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రొత్సహించేందుకు జనవరి 6 నుండి కార్తీక్ ప్రీమియర్ లీగ్..

నంద్యాల, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధిః
ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రొత్సహించి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించేందుకు శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కార్తీక్ ప్రిమియర్ లీగ్ పోటీలను జనవరి 6 నుంచి ప్రారంభించడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గ వైసీపీ యువనేత శిల్పా కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు నంద్యాల పద్మావతీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి పోటీల వివరాలను వెల్లడించారు. అనంతరం క్రికెట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టీమ్‌ల వారిగా క్రికెట్ కిట్లను శిల్పా కార్తీక్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర రాష్ట్రంలో ఒక పండుగలాగ జరుగుతుందని



తెలిపారు. ముఖ్యమంత్రి యువకుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఆడుదాం పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువకులు ఆటల పట్ల అసక్తి చూపిస్తున్నారని విశేష స్పందన లభిస్తుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రొత్సహించేందుకు కార్తీక్ ప్రిమియర్ లీగ్ పోటీలను జనవరి 6 నుండి క్రికెట్ పోటీలతో ప్రారంభమయి కబడ్డి, బ్యాడ్మింటన్ ఖోఖో, వాలిబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫిలు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మహానంది దేవస్థాన చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, బండిఆత్మకూరు మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మహానంది వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న సన్నిదిలో.. ప్రముఖులు

శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్27, ప్రభాతవార్త
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను బుదువారంనాడుఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు, దేవదాయశాఖ మీసనర్ ఎస్.సత్య నారయణ ఇరువురు ప్రముఖులు వారు శ్రీశైల మల్లన్న దర ్శనార్ధమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్దంగా ఆలయ ఈఓ పెద్దిరాజు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో ఇరువురు ప్రముఖులకు వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్ధప్రసాదాలను అందించారు.తదుపరి మంత్రి కొట్టు సత్య నారయణ దంపతులకు,కమీషనర్ సత్యనారా యణకు వారికి శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఓ భహుకరించారు.



# ప్రధాని మోదీకి.. కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్..!

- బాల్యవివాహాలపై దేశస్థాయిలో గళం విప్పనున్న లేడీ ఆఫీసర్
- జిల్లా సమస్యలను ప్రధాని దృష్టికి తేనున్న ఐఏఎస్ అధికారి
- ఢిల్లీలో ప్రధానమంత్రి అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశాలు
- 5 రాష్ట్రాల నుంచి ఎంపికైన 5 మంది కలెక్టర్‌లలో కర్నూలు కలెక్టర్
- ఏపీ చీఫ్ సెక్రటరీతో కలిసి సమావేశాలకు హాజరైన కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు జిల్లా కలెక్టర్ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దేశంలో వేళ్లూనుకుపోయిన సున్నితమైన సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకురానున్నారు. తరాలుగా తిష్ట వేసిన బాలికల, మహిళల సమస్యలు-పరిష్కారాలపై గురువారం పీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలలో వివరించనున్నారు. ఇలాంటి సమస్యలపై కలెక్టర్‌గా ఆమె చేస్తున్న పోరాటం.. వచ్చిన సత్ఫలితాలను ఆమె వివరించనున్నారు. ఇలాంటి సమస్యలు కర్నూలు జిల్లాకు మాత్రమే పరిమితం కాదని దేశవ్యాప్తంగా ఉన్నాయని.. అలాంటి సమస్యల పరిష్కారంపై నీతి అయోగ్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు నడవాలని కర్నూలు కలెక్టర్ డా.గుమ్మళ్ల.సృజన వివరించమన్నారు.

కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలకు ఆమె హాజరయ్యారు. వందల మంది కలెక్టర్‌లతో కలిసి ఆమె కార్యక్రమానికి హాజరు కాలేదు. రాష్ట్రం నుంచి ఒకరుగా... అంతకుమించి దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల నుంచి కేవలం ఐదు మంది కలెక్టర్లు సమావేశాలకు హాజరుకాగా అందులో జిల్లా కలెక్టర్‌గా హాజరు కావడం విశేషం, గర్వకారణం. ఎందరో అధికారులు బాల్య వివాహాలు మొదలు మహిళల పోషకాహారం, విద్యాభివృద్ధి సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. అయితే స్పష్టమైన లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికతో కర్నూలు కలెక్టర్ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ విషయాలపై నీతి అయోగ్ సమావేశంలో కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించనున్నారు.

దేశంలోనికి చాలా అంశాలపై నీతి అయోగ్ సమావేశాల్లో చర్చించేందుకు ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఢిల్లీలో నీతి అయోగ్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. ఈ సమావేశాలలో కీలక అంశాలపై మాట్లాడేందుకు కేవలం ఐదు రాష్ట్రాల నుండి ఐదు మంది కలెక్టర్లు మాత్రమే ఎంపిక అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి ఐదుగురు కలెక్టర్లు సమావేశాలకు హాజరయ్యారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టం డాక్టర్.జి.సృజన సమావేశాలకు హాజర య్యారు. ఈ సమావేశాలలో గురువారం రోజు డాక్టర్ సృజన ప్రధానమంత్రి ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల సహకారంతో బాల్యవివాహాల నియంత్రణకు జరుగుతున్న కృషి, బడి బయట పిల్లలు బడిలో చేర్పించడం, 10 నుండి 19 సంవత్సరాల బాలికలకు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు పాఠశాలల్లో విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం, అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషకాహారం అందించడం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మోడీకి వివరించనున్నారు, జిల్లాలో కలెక్టర్ చేపట్టిన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.95 కోట్లు



మంత్రాలయం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో డిసెంబర్ నెలకు గాను రూ.3,95,74,004 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు.26 రోజులకు గాను ఈహుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 71 గ్రాములు,వెండి 439 గ్రాములు భక్తులు సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## అదుపు తప్పిన విద్యార్థుల బస్సు..!

: డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం
: ఫెయిల్ అయిన బ్రేకులు..
: ఐదుమంది విద్యార్థులకు గాయాలు



ప్యాపిలి డిసెంబరు27ప్రభాతవార్త :
ప్యాపిలి నుండి గుడిపాడుకు విద్యార్థులను తీసుకుని వెళ్ళుతున్న ఆర్టీసిబస్సుకు బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపు తప్పి ప్రమాదం జరిగింది. ఆర్టీసి బస్సు డ్రైవర్ పవన్ చాకచక్యంగా వ్యవహరించి ప్రమాదాన్ని నివారించారు. ప్యాపిలి నుండి గుడిపాడుకు విద్యార్థుల కోసం నడుపుతున్న ఆర్టీసి బస్సు గ్రామ సమీపంలోకి రాగానే బ్రేకులు ఫెయిల్ అయినట్లు గుర్తించిన డ్రైవర్ బస్సును చాకచక్యంగా నిలిపివేశారు. దీనితో ఐదుగురు విద్యార్థులు స్వలంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో25 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. స్వల ంగా గాయపడిన విద్యారు ్ధలకు ప్రాథమిక చికిత్సను అందించారు. ఒక్కసారిగా ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానికులు ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. బస్సుకు బ్రేకులు పెయిల్ అయి అదుపు తప్పిన బస్సును చాకచక్యంగా నిలిపిన డ్రైవర్ పవన్‌ను ప్రజలు అభినందించారు. బస్సు ప్రమాదం నుండి విద్యార్థులు క్షేమంగా బయట పడటంతో తల్లితండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# మా ఆకలి తీర్చండి.. మామయ్యా..!

- పళ్లెలు పట్టుకుని పసిపిల్లలు సరికొత్త నిరసన..
- అంగన్‌వాడీల సమ్మెకు పిల్లలు మద్దతు పలికిన వైనం..

మా ఆకలి తీర్చండి మామయ్యా.. పల్లెల అమ్మలపై కనికరించి అంగన్‌వాడీ కేంద్రాలను తెరపించండి జగన్ మామయ్యా.. అంటూ పళ్లెలు పట్టుకుని పసిపిల్లలు వారి తల్లిదండ్రులతో కలసి అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు ప్రకటించారు..

కోసిగి, డిసెంబరు 27, ప్రభాతవార్త
తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 12వ తేదీ నుంచి అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ప్రారంభించిన సమ్మె రోజుకొక వినూత్న రీతిలో నిరసలు జరుగుతున్నాయి.. ఇందులో భాగంగా బుధవారం కోసిగిలోని



2లో

అంబేద్కర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ సమ్మె శిబిరానికి పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు వచ్చి సమ్మెకు మద్దతు ప్రకటించారు.. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలు మూత పడడంతో పసిపిల్లలకు అవసరమైన పౌష్టికాహారంతో పాటు ఆట, పాటలు కరువయ్యాయి.. ప్రభుత్వం మూత పడిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించి సచివాలయాల సిబ్బందిని ఏర్పాటు చేసినా ఫలితం కనిపించడం లేదు.. కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చేందుకు ఎవ్వరు ముందుకు రావడంలేదు.. దీంతో పసిపిల్లలు, ప్రీస్కూల్ పిల్లలకు..



## నేటి నుండి నీషెడ్యూలే ..
## నా షెడ్యూలు..
# ఎలా అడ్డుకుంటావో చూస్తా..!

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

మా పార్టికి చెందిన హామీలు మేము చెప్పుకోవడానికి అవకాశము లేదు కాని మీరు మాత్రము మీ గొప్పలు చెప్పు కోవడానికి అనుమతులు ఉంటాయి షెడ్యూలు పేరుతో అడ్డు కుంటే నేటి నుండి నీ షెడ్యూలే నా షెడ్యూలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. బుదవారము సొంత్రము దొర్ని పాడు మండలంలోని బాగ్యనగరులో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ బాబు ష్యూర్టి భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమానికి నిర్వహించడానికి బాగ్యనగరుకు చేరుకున్నారు అయితే అక్కడ అంతకు ముందే యంయల్‌ఏ గంగుల బ్రిజేంద్రనాదరెడ్డి గడప గడపకు మన కార్యక్రమము నిర్వహిస్తున్నారు. దీనితో లా అండ్‌అర్డకు భంగము కలుగుతుందని భూమా అఖిల ప్రియను పోలీసులు అడ్డుకున్నారు.దీనితో అమె పోలీసులపై విరుచుకుపడ్డారు..!

నంద్యాల, డిశంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి
నన్ను అడ్డుకోవడము మంచి పద్దతి కాదన్నారు, అళ్లగడ్డ నియోజక వర్గంలో మునుపెన్నడు ఇలాంటి నీచ రాజకీయలు జరుగ లేద నా ్నరు. అదికారమును అడ్డు పెట్టు కుని పోలీసులను వాడుకుంటు న్నారని ఇవి చాలా నీచ రాజకీయల న్నారు. నీవు ఎంఎల్‌గా అన్‌పిట్ అని అరోపించారు. మీరు నన్ను అడ్డుకుంటే నేటి నుండి అయన షెడ్యూలే నాషెడ్యూలని అన్నారు. అడపిల్ల ఉసురు ఊరక పోదా



న్నారు. నేడు ఊరు మొత్తం తాళాలు వేసి ఇక్కడే ఉంటాం ఎమ్మెలే ఉలా తిరుగుతాడో మేం కూడ చూస్తామన్నారు. అదికార పార్టిలో ఉంటే పోలీసులను అడ్డ పెట్టుకుని ఎన్ని అరాచకాలు చేస్తు న్నా చూస్తున్నాము. మీరు మ... గా కొండాపురము పెట్టు

2లో

## 215.04 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ





శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్27, ప్రభాతవార్త
శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో బుధువారంనాడు 215.04 కోట్ల రూపాయల అంచన వ్యయంతో తలపెట్టిన వివిద 14 అభివృద్ది పనులకు ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం నియేజకవర్గ శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి సంయుక్తంగా కలసి భూమిపూజ, శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్థానిక గంగాధర మండపం సమీపంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఆయా పూజాదికాలు జరిపంచబడ్డాయి.తరువాత శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శంకు స్థాపన ఫలకాలు అవిస్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ, ధర్మకర్తలమండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజు, దేవదాయశాఖ ఛీఫ్ ఇంజనీరు సుసర్ల శ్రీనివాసరావు, దేవదాయశాఖ ఎస్.ఈ సి.పుల్లయ్య, డా.వేదాంతం రాజగోపాలచక్రవర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు మేరాజోత్ హనుమంతునాయక్, ప్రత్యేక ఆహ్వానీతులు తన్నీరు ధర్మరాజు, దేవస్థానం ఈఈ వి.రామకృష్ణ, అర్చకస్వాములు, వేదపండింతులు, పర్యవేక్షకులు, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే.. మళ్లీ జగనన్ననే సీఎం కావాలి



2లో

# టీడీపీ నేతలు.. కళ్లులేని కబోదులు..!

- అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నా విమర్శలు - ఎమ్మెల్యే కాటసాని



కొలిమిగుండ్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:
ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు అభివృద్ధి చూడలేని కళ్లులేని కబోదు లంటూ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు.బుధవారం కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో రూ.1.25కోట్ల నిధులతో చేపడుతున్న బైపాస్ రోడ్డుకు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి భూమిపూజ నిర్వహించారు.అనంతరం మండలం లోని నందిపాడు గ్రామంలో రూ.1.29 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, పలు వీధుల్లో సీసీ రోడ్లు పూర్తి కావడంతో ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంటే టీడీపీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఏ ప్రభుత్వం అందించనన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి జగనన్న అందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని పేర్కొన్నారు. కోట్లాది రూపాయల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నా అభివృద్ధి ఎక్కడా అంటూ టీడీపీ నాయకులు ప్రశ్నించడం విడూ ్డరంగా ఉందని పేర్కొన్నారు. నందిపాడు గ్రామ సర్పంచ్ గురివిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, బిగాలవెంకట సుబ్బయ్య, ఇటిక్యాల శేఖర్‌రెడ్డి, కోట పాడు ఈశ్వర్‌రెడ్డి, నందిపాడు రాఘవ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో రెండు ఇళ్లలో చోరి..!

- బంగారు,నగదు అపహారణ

వెల్దుర్తి, డిసెంబర్27, ప్రభాతవార్త
మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రెండు ఇళ్లలో చోరి జరిగింది. యల్లరాముడు ఇంటికి తాళం వేసి తన కుటుంబసభ్యులతో పొలానికి వెళ్లగా ఇంటికి ఉన్న తాళాన్ని పగులగొట్టి రెండు బీరువాలో ధ్వంసం చేసి అందులో ఉన్న బంగారు, నగదును అదేవిధంగా రవీంద్రనాథ్‌చౌదరి ఇంట్లో ఇంటి తాళం పగులగొట్టి కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహారించినట్లు బాధితులు వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి చోరి జరిగిన ఇళ్లను పరిశీలించి బాధితులను విచారించారు.ఇందుకు సంబంధించి యల్లరాముడు ఫిర్యాదు మేరకు అతని ఇంట్లో 8 తులాల బంగారు దొంగిలించ బడినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



## జీఓ నం.512 సూత్రధారి, పాత్రదారి జగన్‌రెడ్డే : బిటి నాయుడు



కర్నూలు న్యూసిటి, డిసెంబరు 27, ప్రభాతవార్తః
భూ యాజమాన్యానికి భంగం కలిగించే జిఓ నం.512 వెంటనే ఉపసంహారించుకోవాలని టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన మోహన్‌రెడ్డికి సూచించారు. నగరంలోని నిరవధిక నిరాహారదీక్ష శిబిరాన్ని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్‌తో కలిసి దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర ్భంగా విలేఖరులతో మాట్లాడుతూ న్యాయవాదులు అనునిత్యం న్యాయం కోసం పోరాడుతూ ప్రజలకు మేలు చేకూర్చే వీరు ప్రజల భూముల యాజమాన్య హక్కులకు భంగం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓనం.512 అని, ప్రజల అస్తులను కొల్లగొట్టేందుకు జగన్ అడుతున్న కుట్రలో భాగమేనని ఆయన వివరించారు. అయితే ప్రస్తుత జిఓ ప్రకారం ఈ వివాదాలన్ని కూడ రెవిన్యూ పరిధిలో పరిష్కరించేందుకు వీలు కలిగిస్తున్నందున పేదల భూములను కూడ బడా భూస్వాములు తమ బలాన్ని చూపి అక్రమంగా తమ స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని, రెవిన్యూ ఉద్యోగులు ఇప్పటికే పనివత్తిడి కారణంగా వారి విధులు సక్రమంగా నిర్వర్థించ లేకున్నారు. ఇదంతా జగన్‌మోహన్‌రెడ్డి భూకబ్జాలకు అడిన నాటకమని, భూములు రీ సర్వే పేరుతో భూములన్నింటిని కబ్జాచేసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి కుట్రచేస్తున్నారని పేర్కొన్నారు. న్యాయవాదులు 17 రోజులుగా దీక్షలు కొనసాగిస్తుంటే ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్యాయవాదులు చేస్తున్న ఈపోరాటానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో న్యాయవాదుల పోరాటానికి తమసహకారం అందిస్తామని తెలిపారు.

## డైట్ బిల్లులు పెండింగ్ - ప్రిన్సిపాల్

**అవుకు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని కస్తూరిబా హైస్కూల్‌లో గత కొన్ని నెలలు డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. దీంతో స్కూల్ నిర్వహణ కష్టమవుతుందని ఆమె తెలిపారు. బిల్లులు పెండింగ్ ఉండడంతో సొంత జీతాలు వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు భోజనం తయారుచేయడానికి నెలకు దాదాపు రూ.30 వేల వరకు గ్యాస్ బిల్లు అవుతుందని ఆ అమౌంట్‌ను సొంత జీతాల నుండి వాడుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈవిషయంపై సంబంధిత అధికారులు స్పందించి డైట్ బిల్లులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## కుష్టు రోగులకు గుర్తించే కార్యక్రమం

**కర్నూలు అర్బన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** కర్నూలు మెరీడియన్ ఫంక్షన్ హాల్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సిడిసి) కుష్టురోగులను గుర్తించే కార్యక్రమం జిల్లా లెప్రసీ ఏయిడ్స్ అధికారి డా.భాస్కర్ ప్రారంభించారు. జిల్లాలో 27వ తేది నుండి 12-01-2024 వరకు ఆశా మరియు పురుష వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబ సభ్యున్ని పరీక్ష చేస్తారన్నారు. స్పర్శలేని మచ్చలు, నరాలు వాపు, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం కాళ్ళకు పుండ్లు మొదలైనవి అనుమానిత కుష్టువ్యాధి లక్షణాలు ఉంటే డాక్టరుతో చూపించి వ్యాధి నిర్ధారించి ఎం డి టి బహుళ ఔషధ చికిత్స ఉచితంగా అందిస్తారన్నారు. చికిత్స 6 నుండి 12 నెలలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డా.మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ సమాజంలో కుష్టు రోగుల పట్ల వివక్ష చిన్నచూపు చూడరాదన్నారు. కార్యక్రమంలో డా.భాస్కర్ (డిఎల్‌డిఓ), డా.మల్లిఖార్జునరెడ్డి (డిఎన్ఎంఓ), శివశంకర్ (హెచ్ఇఓ),యూహెచ్‌సి వైద్యాధికారి మాధవి, వార్డు మెడికల్ ఆఫీసర్ డా.శ్రీదేవి, డిపిఎంఓ రాజు, హాక్, పిటి రెడ్డి బాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 27, ప్రభాతవార్త:** విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, మన పరిసరాలను గమనిస్తు మన లక్ష్యానికి తగిన చదువును చదవాలని అసెంచర్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీనియర్ మేనేజరు హెచ్‌సిఎం క్యాపబిలిటి లీడ్ అర్షియా నస్రీన్ మీర్జా అన్నారు. ఉస్మానియా కళాశాల మహిళా విభాగంలో వ్యక్తిత్వ వికాసం, కేరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాను కర్నూలులోనే ఉన్నత విద్యవరకు చదివానని డిగ్రీలో బిఏ ఇంగ్లీష్ చదివానని అప్పుడు ఆంగ్లభాషలో మంచి వ్యక్తికరణ నైపుణ్యాలు నేర్చుకున్నానని తాను ప్రస్తుతం నిర్వహిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాన్ని తరువాతి కాలంలో సాధించగలిగానని ప్రస్తుతం నార్త్ అమెరికా, నార్త్ ఈస్ట్ రీజియన్ డెలివరీ హెడ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఆమె తెలిపారు. ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ షమివుద్దిన్ ముజమ్మిల్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు నిజమైన సంతోషం తమ సంతానం విజయం సాధించినప్పుడే లభిస్తుందని వారి తండ్రి గర్వపడేవిధంగా అర్షియా మీర్జా ఉన్నతస్థానాలను అధిరోహించారని విద్యార్థులందరు ఆమె ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉస్మానియా కళాశాల తెలుగుశాఖధ్యక్షులు ప్లేస్‌మెంట్ అధికారి డా.మండి అన్వర్ హుసేన్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం అనేది చదివితే వచ్చేది కాదని మహాత్ముల జీవిత చరిత్రలు, గొప్పవారి అచరణలు తెలుసుకొని వాటిని అచరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం అలవడుతుందని విద్యార్థులకు తెలిపారు. కళాశాల మహిళా విభాగం స్పెషల్ ఆఫీసర్ బీబీ నవాజ్ విద్యార్థులకు కార్యక్రమ విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అర్షియా న శ్రీన్ మీర్జా సమాధానాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉస్మానియా మహిళా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎం హబిబుల్లా బేగ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలి

**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** కర్నూలు మున్సిపల్ పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ 12 రోజులుగా క్లాప్ ఆటోలు అపి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నగర కమిటీ అధ్వర్యంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి రఘుశేఖర్ అధ్యక్షతన కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ రామాంజనేయులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో కార్మికులను ప్రజలను కలుస్తూ వారి బాధలు వింటూ ఈరాష్ట్రంలో చాల మంది కార్మికులు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ఉండడమే కాకుండా థర్డ్‌పార్టీ ఏజెన్సీలలో పనిచేయడం వలన కార్మికులకు పనితగ్గి జీతం కార్మికుల చట్టాలు అమలు కావడం లేదని అందుకు పర్మనెంట్ ఉద్యోగులుగా ఉండేందుకు చుస్తానని మాట ఇచ్చారని గుర్తుచేశారు. మాట తప్పే మడమతిప్పె రెడ్డి ఎజెన్సీలాంటి బినామీ ఏజెన్సీలను ఏర్పాటు చేసి కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా అగ్రిమెంటు ఉన్నా అమలు చేయకుండా పనిభద్రత కల్పించకుండా కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. క్లాప్ డ్రైవర్లకు 6 నెలల నుండి 12 నెలల జీతాలు రాకపోతే ఏవిధంగా కుటుంబాలను పోషించుకుంటారని వారు ప్రశ్నించారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయకుండా జీతాలు ఇచ్చి ఫైల్స్ సబ్మిట్ చేసిన తరువాతనే బిల్లు మంజూరు చేయాల్సిన కమిషనరు ఒక ఐఏఎస్ అధికారి ఉండి మాముళ్ళకు లొంగిపోయి ఇష్టానుసారంగా బిల్లులు చేశారని విమర్శించారు. క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు, ఈఎస్ఐ, పిఎఫ్ పూర్తిగా కార్మికులకు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్, రాజేష్, షఫి, దసరత్, రామచంద్ర, మద్దిలేటి, అహమ్మద్, రవి, పరమేష్ క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం పతనానికి ఈ అందోళనలే ఆరంభం

**వెల్దుర్తి, డిసెంబర్27, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం పతనానికి ఈ ఆందోళనలే ఆరంభం అని కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు కె.బాబురావుతో మాజీమంత్రి మారెప్ప అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఏపి అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చెవులు,కళ్ళు,నోరు మూసుకొని చెడు మాటాడకు,చెడు వినకు,చెడు చూడకు అని బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.వెల్దుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు.వారు దీక్షశిబిరానికి చేరుకొని అంగన్‌వాడీలతో మాట్లాడారు.వైకాపా ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. తెలంగాణ తరహాలో వేతనాలు అడగడంలో తప్పు లేదన్నారు.సమానపనికి సమాన వేతనం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. మీ సమస్యలను డిసిసి అధ్యక్షులు బాబురావు ద్వార రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీకి తెలియజేస్తామని మాజీ మంత్రి మారెప్ప ఈ సందర్బంగా తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏపిలో వస్తుంది అప్పుడు మీ సమస్యలన్నీ తీరుస్తామన్నారు. వైకాపా ,తెదేపా,జనసేనలు బిజెపితో కలిసి ఉన్నాయని వారు ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కె.బాబురావుతో మాజీమంత్రి మారెప్ప,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్ బాష,కార్యకర్తలు చిలిపి క్రిష్ణ,అంగన్‌వాడీల సంఘం నాయకులు సంధ్యారాణి,భారతి, చాందినీ,ఈదమ్మ,వరలక్ష్మీ,భారతి,సాలమ్మ,రమణమ్మ,రేణుక,సురేఖ, పుష్పావతి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమిపూజ

**పత్తికొండ, డిసెంబర్27, ప్రభాతవార్త:**

పత్తికొండ పట్టణంలోని 2వ వార్డులో చేపట్టే సీసీ రోడ్డుకు మాజీ మంత్రి కుమార్తె,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సర్పంచ్ కొమ్ము దీపికలు బుధవారం భూమిపూజ చేశారు.కాలనీవాసుల సౌకర్యార్థం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు తమ కాలనీలో సీసీరోడ్డు నిర్మించాలని కోరిన వెంటనే ఆర్థిక సంఘం నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు.అలాగే వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.తమ సమస్యను పరిష్కరించినందుకు మాజీ ఎంపిపి నాగరత్నమ్మకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఆమె మాట ఇస్తే తప్పకుండా నెరవేరుస్తారని కాలనీ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.ఆమె తండ్రి మాజీ మంత్రి ఉన్నప్పటి నుంచి పట్టణ ప్రజలు ఏ వీధిలోకిపోయిన ఆమెను చిరునవ్వుతో పలకరిస్తున్నారని కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యను పరిష్కరి చే విధంగా చొరవ చూపిస్తున్నారన్నారు. మాజీ సర్పంచ్ సోమశేఖ ర్,వార్డుమెంబర్లు బండి మస్తాన్,పాల్‌బాషా, సుంకన్న,టైలర్ రంగన్న,లింగన్న, గుండు మహమ్మద్,ఇస్మాయిల్,వలి,మాజీ ఎంపిటిసి కొమ్ము నెట్టెకల్ పాల్గొన్నారు.

## నేటి నుండి నీషెడ్యూలే ..నా షెడ్యూలు.. ఎలా అడ్డుకుంటావో చూస్తా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బాగ్యనగరుకు మార్చుడు ఏమిటిని ప్రశ్నించారు. చివరకు తెలుగు దేశంకు మీటింగు ఎవరు వెళ్లకూడదని హుక్కుం జారీ చేశారన్నారు. తాను అనుమతి కూడా తీసుకున్నారని మీరు అనుమతి ఇచ్చారు మీరు ఎందుకు అడ్డుకుంటున్నారని చెప్పారు. మీరు ముందుగ మీరు నాకు నోటీసు ఎందుకు ఇవ్వలేదని పోలీసులను ప్రశ్నించారు.కేలవము తెలుగు దేశం పార్టి వారి ఇబ్బందులు పెట్టుతున్నారు.నన్ను అరెస్టు చేయడానికి పూనుకోవడము మంచి కాదన్నారు. గతంలో ఎందరో ఇక్కడి నుండి శాసన సభ్యులుగా ఉన్నారు. కాని ఎప్పుడు నిలాగా చెయ్యలేదన్నారు. భయం నాకు ఉండాలి మీకు ఎందుకు వస్తుందని అరోపించారు. నన్ను అపాలని అనుకుంటే ఇంటి దగ్గరనే అపాలని చెప్పారు. కేసులు పెట్టి భయపడితే భయపడే ప్రసక్తి లేదన్నారు. నేను భయ పడేదానిని కాదు అన్నింటికి తెలగించి రాజకీయాలోదిగాను. ఇక్కడ మిమ్ములను చూసి కాదు నాడు ఓటు వేసింది జగన్‌మోహన్‌రెడ్డిని చూసి మిమ్ములను గెలిపించారు.

## మోకాళ్ల పై నిలబడి అంగన్‌వాడీల నిరసన



**ఉయ్యాలవాడ, డిసెంబర్27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ఉన్న రెవెన్యూ కార్యాలయం వద్ద బుధవారం 16వ రోజు అంగన్‌వాడీ వర్కర్లు మొకాళ్ల పై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు కూరగాయలు,నిత్యవసర వస్తువులు ధరలు,పెట్రోల్,డీజిలు ధరలు పెరుగుతున్నాయని అందుకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు.పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అధికంగా జీతం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని విస్మరించారని వారన్నారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు తమ సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు.

## కురువ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**పత్తికొండ, డిసెంబర్27, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో రామ్‌దాస్ హోటల్ ఆవరణంలో కురువ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం పెద్దలు బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పర్ల శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ తిప్పన్న,రిటైర్డ్ విద్యుత్ అధికారి నక్కా లింగన్నలు మాట్లాడుతూ కురువలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు.ప్రతి కురువ ఆర్థికంగా ఎదిగేందుకు అందరు ఐక్యమత్యంగా ఉండి సహకరించుకోవాలని వారు సూచించారు.కరువలు రాజకీయంగా ఎదిగేందుకు పోరాడి సీట్లు సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పర్ల ప్రకాష్,పెట్రోల్‌బంకు హనుమంతు,టీచర్ నాగభూషణ్,సురేంద్ర,మంకీ లక్ష్మన్న,జోలాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పనులను చేపట్టండి

**ఉయ్యాలవాడ, డిసెంబర్27, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలో ఉన్నటువంటి మండల పరిపాలన అధికారి కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ కింద పనిచేసే కూలీలకు రోజు చేసే పనికాకుండా కొత్త పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏపీవో రవిప్రకాష్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీకి వచ్చే కూలీలు సరైన సమయానికి రావాలని,వచ్చిన వారికి కొలతల ప్రకారం పనిని చూపించి ఆ పనికి తగిన వేతనం పడేలా చూసుకోవాలని ఎఫ్ఏలకు తెలియజేయడం జరిగింది.పనిచేసిన వారికి వారి అకౌంట్లల్లో డబ్బులు పడకుంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీ షరీఫ్,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె నోటీసు

**చాగలమర్రి, డిసెంబర్27, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో సర్వశిక్షణ అభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం ఎంఈవో న్యాంతుల్లాకు సమ్మెకు నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు.సమాన పనికి సమాన వేతనం అందించి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలన్నారు. ఎస్టీయు, పీఆర్‌టీయు,యుటీఎఫ్ సంఘాల ఉపాధ్యాయుల మద్దతుతో సమ్మె కొనసాగిస్తున్నామని తెలిపారు.

## వేతనాలు పెంచాలని సమ్మె చేపట్టిన నగర పంచాయతీ కార్మికులు

**బేతంచెర్ల, డిసెంబర్27, ప్రభాతవార్త:** నగర పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బంది వేతనాలు పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల నాయకులు రంగడు,పద్మావతిలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.21వేలు పెంచాలని అలాగే ఉద్యోగభద్రత పెంచాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తమకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అలాగే కరోనా సమయంలో ప్రాణత్యాగాలు చేసి ప్రాణాలు పోగొట్టుకున్న పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో కళ్లకు మొక్కినవారు కనీసం తినేందుకు తిండి ఉందా అని పలకరించేవారులేరని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో మంది రాజకీయ నాయకులు సమాజ సేవకులమని చెప్పుకునేవారు సైతం కరోనా మహమ్మారికి భయపడి ఇళ్లకే పరిమితమైతే తమ పారిశుద్ధ్య కార్మికులు మాత్రం ప్రాణాలను,కుటుంబాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తే నేడు ఆ కుటుంబాలు రోడ్డునపడినా పట్టించుకోకపోవడం ప్రభుత్వాలకు నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కరించకపోతే ఇప్పుడిప్పుడే దేశంలో విజృంభిస్తున్న కరోనా మహమ్మారి సమయంలో తమ సేవల విలువ ఏమిటో తెలియజేప్పేందుకు సంసిద్దులమవుతున్నామని ఇక ఫలితం ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు వై.వి. వెంకటేశ్వర్లు,రామాంజనేయులు,సంజీవనాయుడు,షేబారాణి,నాయకులు,కార్యకర్తలు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని అలాగే ఈ ప్రభుత్వ పతనం మొదలైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్రథాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక కొలిమిపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ ఇందిరారెడ్డి ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఇటీవలే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన మిని మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక చోట్ల దౌర్జన్యాలు,అక్రమాలతోపాటు కక్షసాధింపు చర్యలు ఎక్కువైపోయాయని దీంతో ప్రజలు విసిగెత్తిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాపురం,జిల్లెల్ల గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం :** బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం,జిల్లెల్ల గ్రామాల్లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగకపోగా వెనక్కుపోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

**చాగలమర్రి, డిసెంబర్27, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాఆరోగ్యశాఖ పరిపాలనాధికారి చంద్రశేఖర్,డీపీఎంవో ప్రసాద్‌లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం 11వ వార్డులో జరుగుతున్న కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను పరిశీలించారు.ప్రతి ఇంటికి వెళ్లి తప్పకుండా వ్యాధిగ్రస్తులు గుర్తించి వైద్యసహాయం అందించాలన్నారు.ఆయన వెంట వైద్యాధికారి ఇమ్రాన్,హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేయించిన సెబ్ అధికారులు

**ఆదోనిటౌన్, డిసెంబర్27, ప్రభాతవార్త;** వివిధ కేసుల్లో ఆదోని సెబ్‌స్టేషన్ పరిధిలో పట్టుబడిన మద్యాన్ని బుధవారం రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా అడిషనల్ ఎస్పీ క్రిష్ణకాంత్‌పటేల్ ఆదేశాల మేరకు జిల్లా ఏఈఎస్ రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మొత్తం పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇందులో 20 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 158 లీటర్ల సారాయి. 91 కేసుల్లో పట్టుబడిన 24,404 టెట్రా ప్యాకెట్లు మొత్తం 2230 లీటర్ల కర్ణాటక మద్యం నశింపజేసినట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పూర్తిస్థాయిలో అక్రమ మద్యం సరఫరాను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్ననే సీఎం కావాలి

**బనగానపల్లె, డిసెంబర్27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని 3వ గ్రామ సచివాలయ పరిధిలో గల ఖాజీవాడ,నాయిబ్రాహ్మణ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే హజరత్ అబ్బాస్ అషుర్‌ఖానాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు.అలాగే రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాలనీలో ఉన్న సమస్యలను స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శివరామయ్య,పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,6వ వార్డు మెంబర్ కె.సురేష్‌బాబు,అలీహుస్సేన్,,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా ఆకలి తీర్చండి.. మామయ్యా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పౌష్టికాహారం కరువైంది.. అంతేకాక గర్భవతులకు, బాలింతకు ఇచ్చే పోషకాలను కూడా ఎవరు అందించక పోవడంతో వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.. గత 16 రోజులుగా మూత పడిన అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించి పౌష్టికాహారం లేకపోవడంతో పిల్లలు వచ్చి తమ ఆకలి తీర్చాలని ఇలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు..చిట్టి చేతులతో ప్లేట్లు, గ్లాసులు పట్టుకుని తమకు బువ్వ కావాలని బతిమలాడారు.. అనంతరం సిఐటియు నాయకులు రాముడు, వీరేష్, అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు సంఘం నాయకులు లూసమ్మ, శైలజ, పద్మలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారించాలని గత 16 రోజులుగా పోరాటం చేస్తున్నా పరిష్కారించాల్సిన ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టించడం దుర్మార్గమని విమర్శించారు..దీంతో కేంద్రాలు మూత పడడంతో పౌష్టికాహారం లేక పసిపిల్లలు ఇలా కంచాలు, గ్లాసులు పట్టుకుని రావడం విచారకరమన్నారు.. ప్రభుత్వం అంగన్‌వాడీలపై బెదిరింపు ధోరణి మానుకుని వారి సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేసారు..ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని, అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు సంబందించి బిల్లులన్నీ సకాలంలో చెలి ంచకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు.. ముఖ్యంగా 2022లోనే సుప్రీం కోర్టు అంగన్‌వాడీలకి గ్రాజ్యూటి అమలు చేయాలని తీర్పు ఇచ్చినప్పటికీ మన రాష్ట్రంలో దానిని అమలు చేయడం లేదన్నారు.. గత 48 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడం లేదని ఇది చాలా దుర్మార్గపు చర్య అని వాపోయారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలకు న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని, ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పసిపిల్లల ఆకలిని తీర్చి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని డిమాండ్ చేసారు.. ఈ నిరసనలో మండలంలోని అన్ని అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు..

## పాస్టర్లను గౌరవించడంతో..జీవితం ధన్యకరం

:-టిడిపి నియోజకవర్గ టిడిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి

**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 27, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని పాస్టర్లను గౌరవించడంతో మా జీవితం ధన్యకరంగా మారిందనిదని మాజీ కెడిసిసి ఛైర్మెన్ రామిరెడ్డి తనయులు, నియోజకవర్గ టిడిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిలు అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో నియోజకవర్గ పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు.మంత్రాలయం నియోజకవర్గంలోనికోసిగి,కౌతాళం,పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో ఉన్న సుమారు 100 మంది పాస్టర్లకు టిడిపి నాయకులు కోసిగి ముత్తురెడ్డి,పల్లెపాడు రామిరెడ్డి,కౌతాళం ఉలిగయ్య ఆధ్వర్యంలో నూతన దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు సేవను వేలమందికి అందిస్తున్న పాస్టర్లను గౌరవించుకోవడం తమకు దక్కిన భాగ్యమన్నారు.భవిష్యత్‌లో పాస్టర్లకు,క్రైస్తవ సోదరులకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.అంతకుముందు పాస్టర్లు రామిరెడ్డి తనయులను పూలమాల దుశ్శాలువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోతులదొడ్డి సర్పంచ్ గోవిందు,పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

## చర్చల పేరుతో బెదిరింపులకు పాల్పడితే బెదిరేది లేదు..

:- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి

**ఆలూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ప్రభుత్వం చర్చల పేరుతో బెదిరింపులకు పాల్పడితే బెదిరేది లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ,బాలరంగమ్మ, ప్రభావతి,భారతిలు అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చమని గత 16రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నాము జగనన్న మగోడు కని,విని,మాట్లాడమని బుధవారం ఆలూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కళ్లు,చెవులు,నోరు మూసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోసం మాయమాటలు చెప్పి నమ్మించిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాటమార్చడ మీకే తగునని మండిపడ్డారు. మహిళలకు గౌరవం ఇవ్వలేని ప్రభుత్వం,మంత్రులకు మహిళ శక్తి ఏంటో చూపిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26వేలు,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు,పెన్షన్ 50శాతం,ఉద్యోగ భద్రత తదితర సమస్యలను అంగన్‌వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీలకు మద్దతుగా ఏపిఎస్ఎస్ఏఈఎఫ్ జేఏసి ఉద్యోగులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు క్రిష్ణ,మైనా,గోవర్ధన్,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల విన్నూత్న నిరసన

**నందికొట్కూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు మున్సిపల్ కార్మికులు రెండవ రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్ళపై కూర్చోని నిరసన తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికుల యూనియన్ నాయకులు మాట్లాడుతు 2019 ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చిన మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వారిని రెగ్యులర్ చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి 5ఏళ్ళు గడుస్తున్న ఇంత వరకు హామీ అమలు చేయలేదని, ఎన్నో సార్లు అంధోళనలు, ధర్నాలు చేసిన భ్రుత్వం స్పవందించక పోవడంతో నిరవధిక సమ్మె చేట్టామని, ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి వెంటనే మా సమస్యలను పరిష్కారించాలని అంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వరరావు,కె. బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, కార్మికుల యూనియన్ నాయకులు పరమేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

:- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు

**ఆలూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త :** వచ్చే నెల 12,13వ తేదీల్లో కర్నూలులో జరిగే ఎస్‌టియు ఏపి 75వ వసంతాల వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనం నందు ఎస్‌టియు 75వ వజ్రోత్సవ గోడపత్రికలను ఎంఈఓ కోమలాదేవి,ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంటనహాల్ నాగరాజు మాట్లాడుతూ ఎస్‌టియు ఉపాధ్యాయ సమస్యల కోసం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 75సం॥లు పూర్తి చేసుకున్న సందర్బంగా రాష్ట్రమంతా కన్నుల పండుగగా వేడుకలు జరుపుతామన్నారు. విద్యారంగ సేవలు ఆత్మాభిమానమే నినాదంగా నిజం నిరంకుశ పాలన ఎదురించి ముక్దుమ్ మోయిద్దీన్ ఆధ్వర్యంలో జూన్ 9, 1947న ఎస్‌టియు ఉద్భవించి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పాటుపడుతూ ఉపాధ్యాయులు ప్రయోజనాలు,ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ సమస్యల సాధనలో తొలి పిఆర్‌సి సాధన నుండి అకుంటిత దీక్షతో అప్రెంటీస్ వెట్టిచాకిరి నుండి విముక్తి పొందగలిగామన్నారు. హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ నుండి ఎస్‌టియు ఏపిగా అడుగడుగునా ప్రత్యేకతను చాటుకుంటూ భాద్యతలకు నిలబడుతూ హక్కులకు కలబడుతూ రాజీలేని మార్గాన పురోగమనిస్తూ గత వైభవాన్ని స్మరిస్తూ మహా నాయకుల త్యాగ నిరితిని పునికిపుచ్చుకుని వర్తమానాన్ని పరీక్షిస్తూ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించే లక్ష్యంతో మనమంతా సంఘసేవకు పునరాంకితమవుతున్న గొప్ప చారిత్రాత్మక సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీనివాసులు,ఈరన్న,ఇక్బాల్ గోవిందప్ప,నేమకల్ నాగరాజు,మండల అధ్యక్షులు అశ్విన్‌కుమార్,మండల ప్రధాన కార్యదర్శి రమేష్,సూర్యనారాయణ,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల కరపత్రాలు విడుదల

**హొళగుంద, డిసెంబరు 27, ప్రభాతవార్త :** జనవరిలో 12,13వ తేదీల్లో కర్నూలులో జరిగే ఎస్‌టియు ఏపి 75వ వసంతాల వజ్రోత్సవ వేడుకల కరపత్రాలను బుధవారం మండల కేంద్రమైన హొళగుందలోని ఎమ్మార్సీ కార్యాలయం నందు ఎస్‌టియు నాయకులు వై వెంకటేష్,శరనప్ప,ఈరన్న,ఉపాధ్యాయులు విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎస్‌టియు ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా వజ్రోత్సవ వేడుకలు కర్నూలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగ సేవల్లో ఆత్మాభిమానమే నినాదంగా నిజం నిరంకుశ పాలన ఎదురించి ముక్దుమ్ మోయిద్దీన్ ఆధ్వర్యంలో జూన్ 9, 1947న ఎస్‌టియు ఉద్భవించిందన్నారు. హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ నుండి ఎస్‌టియు ఏపిగా అడుగడుగునా ప్రత్యేకతను చాటుకుంటూ భాద్యతలకు నిలబడుతూ,హక్కులకు కలబడుతూ రాజీలేని మార్గాన పురోగమనిస్తూ గత వైభవాన్ని స్మరిస్తూ మహా నాయకుల త్యాగ నిరితిని పునికిపుచ్చుకుని వర్తమానాన్ని పరీక్షిస్తూ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించే లక్ష్యంతో మనమంతా సంఘసేవకు పునరాంకితమవుతున్న గొప్ప చారిత్రాత్మక సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు పోతురాజు,దొడ్డబసప్ప,చిన్న లాలస్వామి,గోపాల్,శరణప్ప,మూస,ఈరన్న,రామకృష్ణ,మదన్ గోపాల్, ధనుంజయ,గాదిలింగప్ప,వెంకటేష్,కలందర్,దీప్తి,మంజుల,రాజేశ్వరి,నాగవేణి తదితరులున్నారు.

## ఉచిత నీరు అంటూనే వసూలు పర్వం

**మద్దికెర, డిసెంబరు 27, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సాయినగర్ కాలనీ నందు ఉచిత నీరు అంటూనే కొందరు బడాబాబులు వసూలు పర్వాన్ని కొనసాగిస్తున్నారని తెదేపా జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మద్దమ్మ కుంటకు హంద్రీనీవా నీరు తరలించాలని ఆలోచించి అమలు చేసింది తెదేపా నాయకులు అయితే మేమే మద్దమ్మకుంటకు నీరు తెచ్చామని కొందరు వైసిపి నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో వివిధ కాలనీల్లో నాసిరకమైన రోడ్ల నిర్మాణం,వాటర్ ట్యాంకు నిర్మాణం చేపడుతూ కొందరు బడాబాబులు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ఒకరిద్దరు వైసిపి నాయకులు మండలాన్ని మొత్తం ఏలుతుండడంతో అందులో ఉండే కార్యకర్తలు,నాయకులు తెదేపాలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని పలువురు తెలిపారన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం

**ఆస్పరి, డిసెంబరు 27, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ,ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీళ జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా వారు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరింది. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగన్‌వాడీలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. రాష్ట్రంలో ఉండే అంగన్‌వాడీలంతా కూడా న్యాయం జరుగుతుందని ఎదురు చూశారని కానీ మంత్రులు మాత్రం అంగన్‌వాడీ సంఘాలను మభ్యపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా రూ.1000లు ఇచ్చి సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడ్యువిటి అమలు చేయాలని,మినీ సెంటర్ మెయిన్ సెంటర్‌గా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు,పెండింగ్‌లో ఉన్న టిఏ,డిఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు,రైతు సంఘం నాయకులు రంగస్వామి,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి,మురళీ,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాళ్లు శ్రీదేవి,సరోజమ్మ,విజయలక్ష్మి,విశ్వకుమారి తదితరులున్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ, డిసెంబరు 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో గత రెండ్రోజులుగా హోరాహోరీగా జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ కబడ్డీ పోటీలలో 34జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా జెడ్ టీం బెంగళూరు,రెండో బహుమతిగా అంకుల్ స్కై బాపట్ల,మూడో బహుమతిగా గోనెగండ్ల,నాల్గో బహుమతిగా చందోలి జట్లు కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి రూ.30వేలు వైసిపి రాష్ట్ర నాయకులు, జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి,రెండో బహుమతి రూ.20వేలు వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి,మూడో బహుమతి రూ.10వేలు మండల ఎంపిపి భర్త దాసరి లుముంబా,నాల్గో బహుమతి రూ.5వేలు ఉప సర్పంచ్ భర్త కనుక ఈరన్న,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో క్రిస్మస్ సందర్బంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు అంత ఘనంగా నిర్వహించినందుకు గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమర్‌కి, ఏబిఎం సంఘ పెద్దలు,యవ్వనస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్‌కుమార్,ఏబిఎం చర్చి సంఘ పెద్దలు,యవ్వనస్తులు,ఎంపిటిసిల నామాల శ్రీనివాసులు,బెళ్లు ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర,చా వీరన్న,దుమ్ము హనుమంతు,చాకలి బడేసాబ్,చాకలి తిమ్మప్ప,వైసిపి యువ నాయకులు పులి నరేష్,పిఈటి మాస్టర్లు నాగేంద్ర,ప్రతాప్,సునీల్,డేవిడ్,సంజీవ్ కుమార్,బిట్టు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన సర్పంచ్ శేషన్న



**పగిడ్యాల, డిశంబరు 27,ప్రభాతవార్త :** క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన పగిడ్యాల అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన క్రీడాపోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ పెరుమాల శేషన్న బహుమతులను ప్రధానం చేసినట్లు బుధవారం తెలిపారు. పరుగుపందెం, కబడీ, తాడులాగుడు పందెం మొదలగు మహిళలకు సంబంధించిన పోటీలను నిర్వహించారు. గెలిచిన విజేతలకు సర్పంచ్ పెరుమాల శేషన్న , ఎంపిటిసి మిద్దె స్వాములు, మాజీ ఎంపిటిసిపెరుమాల భాస్కర్చేతులమీదుగా బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాల సుధాకర్, కొల్లం పెద్ద మోషె,శెట్టి నాగన్న, గుంపుల ఈశ్వరయ్య, పాలమర్రి శేషన్న, నాగన్న, స్థానికులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష

**నంద్యాల క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనం నడిపిన కట్టుబడి సురేష్, గొంగటి అభిషేక్‌లకు పదిరోజులు జైలు శిక్ష విధిస్తు నంద్యాల సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆర్ రాంభూపాల్‌రెడ్డి ముందు హాజరుపరచగా ముద్దాయిలకు జైలు శిక్ష విధిస్తు ఉత్తర్వులు జారీచేశారని ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి సభను విజయవంతం చేయండి



**కొలిమిగుండ్ల, డిసెంబర్27,ప్రభాత వార్త:** మాదిగ జాతి భావితరాల భవిష్యత్తు కోసం ఒంగోలు వేదికగా నిర్వహిస్తున్నా మాదిగల మేలుకొలుపు రాష్ట్రస్థాయి సభను విజయవంతం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం ఎమ్మార్పీఎస్ కొలిమిగుండ్ల మండల కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య మాదిగ,పెద్దయ్య మాదిగలతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాదిగల మేలుకొలుపు సమావేశం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు.మాదిగ యువతను సమావేశపరిచి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన మాదిగ సోదరసోదరీమణులు పెద్దఎత్తున తరలివచ్చి మాదిగల మేలుకొలుపు సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం వేదికగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని దండు వీరయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహుడు మాదిగ,మహిళా కార్యకర్తలు తిమ్మక్క,దేవి, సమ్మక్క,వెంకటేశ్వరమ్మ,సావిత్రి,పుల్లక్క తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే మహిళ సంక్షేమం



**కొత్తపల్లి,డిసెంబర్27,ప్రభాతవార్త :** తెదేపా తోనే మహిళ సంక్షేమం సాధ్యమని తెదేపా ఎస్సీసెల్ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి జయసూర్య అన్నారు.బుధవారం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి,నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని నాగంపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెదేపా మెనీఫెస్టోను,వైసిపి వైఫల్యాలతో సామాన్యులు ఎదుర్కోంటున్న ఇబ్బందులను వివరించారు.తెదేపా అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చి సామాన్య కుటుంబాలకు భరోసాను ఇస్తుందన్నారు. మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,తెదేపా మండల అధ్యక్షులు నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడు,బూత్ ఇంచార్జ్ వేంకటేశ్వర్లు తెదేపా నాయకులు హరికృష్ణ,జెల్లా నాగేశ్వరరావు,జెల్లా పరశురాము,లక్ష్మన్న గౌడ్,స్వాములు పాల్గొన్నారు.

## హమాలీలు బాధ్యతతో మెలిగి భవిష్యత్‌కు బాటలు వేయండి : ఎస్.ఐ ఎపి శ్రీనివాసులు



**కోడుమూరు,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** నిరంతరం శ్రమతోనే జీవనం సాగించే హమాలీలు బాధ్యతతో మెలిగి భవిష్యత్‌కు బాటలు వేయాలని కోడుమూరు ఎస్.ఐ ఎపి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో హమాలీలు క్షణికా వేషాలకు దిగి అనవసరంగా కేసుల్లో ఇరుక్కుంటూ వారి బంగారు జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. ప్రతి రోజు మూటలు వేసుకొని సంపాదించే డబ్బును కుటుంబాల పోషణతో పాటు వారి పిల్లలను బాగా చదువు నేర్పించేందుకు ఖర్చు చేసుకోవాలి, కానీ వాటితో సంపాదించిన సొమ్మును స్తృతిమించి మద్యం సేవించి ఆరోగ్యాలను నాశనం చేసుకోరాదని హితవుపలికారు. అదే విధంగా ప్రతి ఒక హమాలి డ్రస్ కోడ్‌ను పాటించాలని, ఈ వృత్తిలో ఉండే వారంతా ఐక్యమత్యంగా ఉండి కూలీలు చేసుకోవాలని సలహాఇచ్చారు. అదే విధంగా హమాలీలకు అక్షర జ్ఞానం కొరవడడంతో వారంతా సమాజంపై అవగాహన లేక పోవడంతో వారిని పావులా ఉపయోగించుకునే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అందుకే ప్రతి ఒక హమాలి చదువుకునేందుకు కూడా ప్రయత్నం చేయాలని సలహాఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు,ఎఐటియుసి నాయకులు ఎం.చిన్నరాముడు, హమాలి సంఘం నాయకులు బజారి,సుంకన్న,ఏడుకొండలు,మద్దిలేటి పాల్గొన్నారు.

## క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



**నందికొట్కూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తంచే అవకాశాలను అందిపుచ్చుకోవాలని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ తెలిపారు. బుధవారం రెండవ రోజు ఆడుదాం-ఆంధ్రా సచివాలయ స్థాయి క్రీడలను ఇండోర్ స్టేడియంలో మరియు పలుచోట్ల క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలలో గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల నైపుణ్యతను వెలుగులోకి తెచ్చేందుకు చక్కని అవకాశమని, కావున అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడు క్రికెట్, కబడ్డీ, బ్యాడ్‌మెంటెన్, ఖో-ఖో వంటి ఆటలలో తమ ప్రతిభను చాటేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా శాప్-కో ఆర్డినేటర్ పెరుమాళ్ళ శ్రీనాథ్, టి.పి.ఓ.బాలమద్దయ్య, ఆర్.ఐ.విక్రమ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు, రియాజ్‌వుద్దీన్, జెసింత, దేవి, దోరతి,పద్మలత, విజయకుమారి, లక్ష్మిసరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



**ఆదోని రూరల్,డిసెంబరు 27,ప్రభాతవార్త :** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బాబు,మండల అధ్యక్ష,కార్యదర్శులు మునిస్వామి,తిక్కప్ప,కెవిపిఎస్ ముఖ్య నాయకులు చక్రవర్తి,తాయన్న, పరమేష్ లు డిమాండ్ చేశారు. గత 16రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం కెవిపిఎస్ ఆద్వర్యంలో నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలువురు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి అనుమతి ఇవ్వండి



**పెద్దకడబూరు,డిసెంబర్ 27,ప్రభాత వార్త:** గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారానికై గ్రామ సేవకుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడించి అక్కడ ధర్నా చేసేందుకు అనుమతి ఇవ్వాలని మండల గ్రామ సేవకులు బుధవారం తహశిల్దార్ వీరేంద్రగౌడ్‌ను అనుమతి కోరారు.ఈ సందర్భంగా గ్రామ సేవకులసంఘం నాయకులు భీమన్న,హుసేని మట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఉన్నతిధికారులకు సమస్యలు చెప్పినట్లు తెలిపారు. అయినా అధికారుల నుండి స్పందన లేదన్నారు.గత పాదయాత్రలో విఆర్ఏలకు ఇచ్చిన మాటను సిఎం నిలబెట్టుకోవాలని అప్పుడు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామన్నారు.ప్రభుత్వ తీరుకు నిరసనగా వేలాదిమంది గ్రామ సేవకులు కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. గ్రామ సేవకులు హైమావతి,ఈరమ్మ,నరసప్ప,లక్ష్మణ్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ వ్యవస్థ.. అవస్థ..



**కోసిగి, డిసెంబరు 27, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న విద్యాశాఖ ఉద్యోగ సిబ్బంది ఈ నెల 20 నుండి సమ్మె బాట పట్టారు.. దీంతో క్షేత్రస్థాయి సమాచారం ఏదీ కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కావడం లేదు.. మరోవైపు మండల కార్యాలయాల్లోనూ సిబ్బంది లేక పరిపాలన కుంటుపడుతోంది.. ఉభయ కర్నూలు జిల్లాలో సమగ్ర శిక్ష పథకంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై సుమారు 1500 మంది ఉద్యోగులు 2005, 2012, 2013 నుంచి పలు దశలలో 18 రకాల ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్నారు.. వీరంతా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారించాలని, ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ తమకిచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుతో బుధవారం 20వ తేది నుండి సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే.. విద్యాశాఖలో పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని ఇవ్వాలని, రూ.10 లక్షలు పదవీవిరమణ బెనిఫిట్స్, పిఎఫ్, ఈఎస్‌ఐ తక్షణం వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు.. అంతేకాక మరణించిన ఉద్యోగుల కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, పదవివిరమణ వయసును 62 ఏళ్లకు పెంచి పార్ట్‌టైం విధానాన్ని రద్దు చేసి, మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి వేతనాలు పెంచాలని కోరుతున్నారు.. ముఖ్యంగా ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెలి ంచాలని, మెడికల్ లీవ్‌తో కూడిన వేతనం అందించాలని, చాలీచాలనీ జీతంతో ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేకని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలుపుతున్నారు.. తమకు హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయడంతో పాటు 23 శాతం జీతం పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న సమ్మె బుధవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది.. దీని వల్ల క్షేత్రస్థాయిలో నాడు-నేడు పురోగతి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కావడం లేదు.. జగనన్న గోరుముద్ద వివరాలు సేకరణ నిలిచిపోగా, 8వ తరగతి విద్యార్థులకు అందించే బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ, డ్రాప్ అవుట్స్ పిల్లల్ని బడిలో చేర్పించే ప్రక్రియకు బ్రేక్ పడింది.. కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయాలోల విద్యా బోధన కుంటుపడగా, సహిత విద్య కేంద్రాల్లోని దివ్యాంగులకు అందించే ఫిజియోథెరపీ ఆగిపోయింది.. కేర్ గివింగ్ వాలంటర్లీ లేకపోవడంతో దివ్యాంగులైన చిన్నారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. దీని వల్ల విద్యాశాఖలో పలు కార్యాక్రమాలు అస్తవ్యస్తంగా మారాయని చెప్పవచ్చు..

**ఎంఎల్ఎ బాలనాగిరెడ్డికి వినతి పత్రం అందజేత:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు వినతి పత్రం అందచేసారు.. మంత్రాలయంలో గడప గడప కార్యక్రమంలో ఉన్న ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో విదులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు..ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్‌పిలు, ఐఆర్పీలు, మెసెంజర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఆస్పత్రిలో రోగులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్27, ప్రభాతవార్త;** ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు యం.తాహేర్‌వలీ, నాయకులు పులిరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం వారు ప్రధాన వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పాత భవనంపై నిర్మాణం పనులు జరుగుతున్న కారణంగా వైద్యం కోసం వచ్చిన రోగులు దోమలబారిన, మరుగుదొడ్లలో నీరు సరిగా రాక తాగునీరు లేక రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో ఒకే ఓపీ కౌంటర్ ఉండడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కొంతమంది వైద్యులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. 12 గంటలు దాటితే వచ్చిన రోగులను ముందే రావాలి అని ఇప్పుడు చూడమని చెబుతున్న సందర్భాలు ఉన్నాయని, అలాగాకుండా చిన్న జబ్బుకైనా చికిత్సను 24 గంటలు అందించాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. అలాగే మాతాశిశు ఆస్పత్రిలో కూడా కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యప్ప, మల్లికార్జున, వీరేష్, శ్యామ్, శ్రీనివాసన్, గోవిందు, రాము, తిమ్మప్ప, వీర తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుడికి ఆర్థిక చేయూత



**ఆదోనిటౌన్, డిసెంబర్27, ప్రభాతవార్త;** జాతీయస్థాయి క్రీడాకారుడు, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన వాల్మీకి పేద యువకుడికి ఆదోని డివిజన్ పరిధిలోని వాల్మీకి ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం నాయకులు బుధవారం చేయూతనందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన కౌతాళం మండలంలోని తోవి గ్రామానికి చెందిన వాల్మీకి బావిగట్టు వీరేష్ అనే విద్యార్థి ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బావిగట్టు వీరేష్ అరుణాచల్ ప్రదేశ్‌కు వెళ్లి రావడానికి ఆర్థిక ఇబ్బంది ఉన్న రీత్యా ఆదోని డివిజన్ వాల్మీకి, ఉపాధ్యాయ, ఉద్యోగులు వెంటనే ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించే వారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు చెప్పారు. ఎవరైనా ఇలాంటి ప్రతిభ ఉండి, ఆర్థిక ఇబ్బందులు ఉంటే విషయాన్ని తమదృష్టికి తీసుకురావాలని, వారికి తగిన ఆర్థిక సాయం అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.నరసయ్య, జి.లక్ష్మీకాంత్, బి.సత్యన్న, రమేష్‌నాయుడు, ఆనంద్, బి.మారయ్య, సుధాకర్, ఎస్.భీమరాజు పాల్గొన్నారు.

## టీకాలు,ఇంజక్షన్లు కొరకు ఇతర జిల్లాకు వెళ్లండి



**మద్దికెర,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వైఎస్సార్ హెల్త్ సెంటర్ నందు టీకాలు, ఇంజక్షన్లు అందక శిశువులు విలవిలలాడుతున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఓ మహిళ బుధవారం స్థానిక పందులకుంట వైఎస్సార్ హెల్త్ సెంటర్ నందు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ మహిళ మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలు వెచ్చించి హెల్త్ సెంటర్‌లు నిర్మించినప్పటికీ అందులో టీకాలు అందడం లేదని ఆరోపించారు. నా కూతురికి ఫస్ట్ డోస్ వ్యాక్సిన్ వేయించడానికి బుధవారం హెల్త్ సెంటర్‌కి వెళ్లగా వ్యాక్సిన్ అక్కడ ఉన్నా ప్రస్తుతం అయిపోయిందని ఎప్పుడు వస్తాయో చెప్పలేమని అనంతపురం జిల్లా గుంతకల్‌కు వెళ్లి అక్కడ వేయించుకోండని ఎంఎల్‌హెచ్‌పి వై మంజుల ఉచిత సలహ్ ఇవ్వడంతో ఆ మహిళ అవాక్కైంది. అలా మాట్లాడితే ఎలా మేడం అని అడుగగా ఇక్కడ బిపి,షుగర్ ట్యాబ్లెట్లు మాత్రమే లభిస్తాయని మండలంలోని ఏ ఒక్క హెల్త్ సెంటర్ నందు నీకు కావాల్సిన ఇంజక్షన్ లభించదని తెలపడం జరిగిందన్నారు. హెల్త్ సెంటర్‌లో ఉన్నటువంటి సిబ్బంది వచ్చినా వ్యాధిగ్రస్తులకు సరైన సమాధానం చెప్పడం లేదని,వ్యాక్సిన్,మరికొన్ని మందులు లభించడం లేదని కావున జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు వ్యాక్సిన్,ఇతర మందులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ కోరారు.

## మృతురాలి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం



**బేతంచెర్ల,డిసెంబర్27,ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన లక్ష్మిదేవి(35)అనే మహిళా కుటుంబానికి టీడీపీ నాయకులు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.గత నెలక్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైన లక్ష్మిదేవి ఇటీవల కోలుకోలేక మృతి చెందడంతో దినకర్మలకై పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్‌లు స్థానిక నాయకులతో కలిసి లక్ష్మిదేవి కుమారుడు మనోజ్‌కు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అలాగే టీడీపీ సభ్యత్వం ఉండడంతో లక్ష్మిదేవి కుటుంబానికి రూ.2లక్షల ప్రమాద బీమా వస్తుందని వారు తెలిపారు.కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలేష్ చౌదరి,రామ్మూర్తి,పిక్కిలి మధు,కిరణ్,సాయి,వెంకటేశ్వర్లు,హరికృష్ణ,గోపాల్, బజార్,మనోహర్ ,రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధంతో జగన్‌కు బుద్ధి చెప్పండి - టీడీపీ నాయకులు



**బేతంచెర్ల,డిసెంబర్27,ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడిగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని టీడీపీ నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి,యల్ల నాగయ్య,షేక్షావలి చౌదరి,తిరుమలేష్ చౌదరి,రవీంద్రనాయక్,మేకల నాగరాజు,గూటం శివ,రూబెన్‌లు అన్నారు. బుధవారం స్థానిక పాతబస్టాండ్ నందు సమ్మెలో భాగంగా దీక్షలు చేపట్టిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులకు సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆటాడుకున్న జగన్‌మోహన్‌రెడ్డి చివరిసారిగా ఆడుదాం ఆంధ్రా పేరుతో గేమ్స్‌ను నిర్వహించడం హాస్యస్పదమన్నారు.2024లో జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో అన్ని వర్గాల ప్రజలు జగన్‌ను ఆటాడుకోవాలని పిలుపునిచ్చారు.పాదయాత్ర సమయంలో తెలంగాణ కంటే రూ.1000లు అదనంగా వేతనం ఇస్తామని అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని వారన్నారు.గత 40ఏళ్లుగా అంగన్‌వాడీ వర్కర్స్ చేస్తున్న సేవలతో మాతశిశుమరణాలు రేటు తగ్గించడంలో కీలకపాత్ర వహించారన్నారు.అలాంటి ఆడపడుచులు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని 16రోజులుగా రోడ్ల పైకి వచ్చి ధర్నా చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేదని వారన్నారు.న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేంతవరకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేసే ఉద్యమానికి టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందని హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు.అలాగే వీఆర్ఏల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్.నాగేష్,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలకు సంఘీభావాన్ని తెలియజేస్తూ వారి చేసే ఉద్యమానికి అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు.ఆయా కార్యక్రమాల్లో విజయ్,జాకీరుల్లాబేగ్,సలీమ్,కౌన్సిలర్లు రామాంజనేయులు,రామ్మూర్తి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగిన ఆడుదాం ఆంధ్రా



**హొళగుంద,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు రెండోరోజు బుధవారం రసవత్తరంగా సాగాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లాలు ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హొళగుంద గ్రామం నుండి 6జట్ల వాలీబాల్ టీంలు బయటకు రాగా 3జట్లు గెలుపొంది మరో మూడు జట్లు రన్నరప్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, మండల కార్యదర్శి షఫీవుల్లాలు మాట్లాడుతూ సిఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే తగిన క్రీడాసామాగ్రిని అందచేసి క్రీడాకారులను ప్రోత్సహించడంలో జగన్ ప్రభుత్వం ఏకధాటిగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఆడేవిధంగా చేపడుతున్న కార్యక్రమానికి క్రీడాకారులు ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-2 రాజశేఖర్, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మన్న,వెల్ఫేర్ అసిస్టెంట్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించండి



**దేవనకొండ,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండలంలో కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించాలని వైద్యాధికారి కళ్యాణ్ సంబంధిత సిబ్బందికి సూచించారు. బుధవారం దేవనకొండలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి సర్వేపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ నెల 27 నుండి జనవరి 12వ తేదీ వరకు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,సూపర్‌వైజర్లు రంగస్వామి,శ్రీధర్,సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**ఆస్పరి,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండలంలోని నగరూరు,బిల్లేకల్, పుప్పాలదొడ్డి, కైరుప్పుల,ముత్తుకూరు గ్రామాల్లో సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సిపిఐ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పాల్గొని జెండాలను ఎగురవేశారు. ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబరు 26వ తేదీన కాన్పూర్ నగరంలో పురుడు పోసుకుని నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసిందన్నారు. స్వతంత్ర్య పోరాటంలో సమ సమాజ స్థాపన కోసం రాజా ఆభరణాలు రద్దు కోసం దున్నేవాడికే భూమి అన్నారని,బడుగు,బలహీన,దళిత,మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందననా న్నరు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.40వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కృష్ణమూర్తి,ఏపి రైతుసంఘం కార్యదర్శులు రంగన్న, సిపిఐ మండల నాయకులు శివన్న,హనుమంతు,మాజీ సర్పంచ్ శరవన్న,వీరేష్,శ్రీనివాసులు, గోపాల్,గిడ్డ య్య,రఘుల య్య, రంగన్న,ఆంజనేయ, రామాంజనేయ,రామచంద్ర,మల్లన్న,చంద్ర,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,లక్ష్మన్న,రంగప్ప,వీరేష్,రామాంజనేయులు,ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం



**కర్నూలు రూరల్,డిసెంబరు 27, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమని బిజెపి కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. ప్రధాని మోడీ చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం సి బెళగల్ మండలంలోని మారందొడ్డి,బూరందొడ్డి గ్రామాల్లో ఎంపిడిఓ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని ప్రత్యక్షంగా ప్రజలతో మాట్లాడడాన్ని గ్రామస్తులు ఆసక్తిగా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందిన టిబి,మాతృవందన,ఆయుష్మాన్ ఆభాకార్డ్స్,కిసాన్ క్రెడిట్ కార్డ్స్,కిసాన్ సమ్మాన్ ద్వారా రూ.6వేలు పొందిన రైతులు,రూ.6100లు విలువ గల ఉచిత ఉజ్వల గ్యాస్,ఆవాస్ యోజన ద్వారా ఇంటికి ఉచితంగా రూ.1లక్ష80వేలు పొందిన గ్రామస్తులు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియజేశారన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో సి బెళగల్ మండల అధ్యక్షులు ఆర్‌జి చిన్న దేవన్న,మండల ఉపాధ్యక్షులు బికె రత్నం,మండల ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసులు,బి మద్దిలేటి,బిజెపి నాయకులు మోహన్,హుసేన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పూజ మహోత్సవం



**ప్యాపిలి డిసెంబరు27(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం ఆలయ ధర్మకర్త రాజానారాయణ మూర్తి, గురుస్వాములు సుధాకర్‌నాయుడు, లక్ష్మిరంగయ్య, నాగేంద్ర, కిరణ్, శ్రీను, గండికోటరామాంజనేయులు ఆద్వర్యంలో మండల పూజా మహోత్సవాన్ని అయ్యప్ప దీక్షాపరులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామి విగ్రహనికి పంచామృతాలతో అభిషేకం, సహస్రనామ పుష్పార్చనలు, మంగళహరతిని నిర్వహించిభక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి విగ్రహన్ని గ్రామోత్సవాన్ని నిర్వహించి శరణుఘోషలను వినిపించారు. స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో ప్యాపిలి పురవీధుల గుండా స్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి గ్రామోత్సవానికి భక్తులు తరలివచ్చి స్వామికి పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పీర్ల చావిడి నిర్మాణానికి టీడీపీ ఇన్‌చార్జి రూ.50 వేలు విరాళం

**కౌతాళంరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త;** మండలంలోని లింగాలదిన్నె గ్రామంలో పీర్ల చావిడి నిర్మాణానికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి బుధవారం రూ.50 వేలు విరాళంగా గ్రామపెద్దలకు అందజేశారు. దేవాలయాలకు తాను ఎల్లప్పుడూ సాయం అందించేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. విరాళం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆ అల్లా ఆశీస్సులు ప్రజలకు, తమకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పదేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, రమేష్‌గౌడ్, వెంకటరెడ్డి, డాక్టర్ రాజానంద్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, శివప్పగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం**

శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా-ఆంధ్రప్రదేశ్

SRISAILA DEVASTHANAM

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన

మూడవ పిలుపు

ఆర్.సి.నెం.కె2/3893/2016, తేది : 25.12.2023

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానమునకు తేది.01.01.2024 నుండి 31-12-2024 వరకు లడ్డు పాకశాలకు మరియు ఆలయ విభాగమునకు అవసరమైన మగ పనివారిని మాత్రమే సరఫరా చేయుటకు ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండర్ కోరబడుచున్నది.

ఇతర వివరముల కొరకు www.apeprocurement.gov.in లో చూడవచ్చును

డి.పెద్దిరాజు, డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి

# అంగన్‌వాడీ వర్కర్లు ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా



**ఆళ్లగడ్డ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** గత 16 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు, అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అధ్వర్యంలో సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా బుధవారం తహాశీల్దార్ కార్యాలయం దగ్గర సమ్మె శిబిరం నుండి ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటి వరకు చేరుకొని ఎమ్మెల్యే ఇంటి దగ్గర ధర్నా చేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బాలవెంకట్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, సిఐటియు పట్టణ కార్యదర్శి రమేష్‌బాబు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగమణి, మనోజ, ఉదయలక్ష్మి, రాజేశ్వరీలు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో తెలంగాణ కన్నా రూ.1000లు అధికంగా ఇస్తానని మాట ఇచ్చారని ఈరోజు ముఖ్యమంత్రి చెప్పిన వాగ్దానం అమలు చేయమని అడిగితే రాష్ట్ర అర్థిక పరిస్థితి బాగలేదు వేతనాలు పెంచమని రాష్ట్ర మంత్రులు మొండిగా చెప్పున్నారని అక్కా చెల్లెమ్మలు 16 రోజులుగా సమ్మెలో ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కా చెల్లెమ్మల సమస్యలు పట్టవా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఏ ఒక్కటి అమలు చేయకుండా అన్ని ఇస్తున్నట్లు ఈరోజు వైసీపీ ప్రభుత్వం చెప్పుకుంటుందని ముఖ్యమంత్రి నేనున్నాను,నేను విన్నాను అంటే 16 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం అని అన్నారు. ఈరోజు అంగన్‌వాడీలపైనా వైసీపీ ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. దీనికి మూల్యం వైసీపీ ప్రభుత్వం చెల్లించుకుంటుందని వారన్నారు. ప్రజలపై బారాలు వేయడానికి ప్రభుత్వానికి చేతనౌతుంది తప్పా వేతనాలు పెంచడానికి ఈప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, తెలంగాణ కన్నా రూ.1000లు జీతం పెంచాలని, సుప్రీంకోర్టు తీరు ్వ ప్రకారం గ్రాచుటి అమలు చేయాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గంగుల ప్రభాకర్‌రెడ్డి మాటా ్లడుతూ ముఖ్యమంత్రితో మాట్లాడి వేతనాలు పెంచేవిధంగా సమస్యలు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ రాజ్యలక్ష్మి, వసంత వై పద్మ, అరుణ, లక్ష్మి సౌజన్య భారతి, శాంతలతో పాటు 500 మంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రామకృష్ణని మర్యాద పూర్వకంగా కలిసిన గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్,డిసెంబరు 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అరెకల్ గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సభ్యుడు అరెకల్ రామకృష్ణని ఆయన నివాసంలో తెదేపా మాజీ ఇంచార్జ గుడిసె ఆది కృష్ణమ్మ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం నందు తెదేపా జెండా ఎగురవేయాలని తనవంతు సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,ఆదోని మండల మాజీ ఎంపిపి మురళీకృష్ణ,వడ్డేమాన్ గోపాల్, రాఘవేంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణి



**కర్నూలు అర్బన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటుందని ట్రస్ట్ ఫౌండర్ స్టేట్ మైనార్టీ సెక్రెటరీ హాఫీజ్ మహమ్మద్ ఇలియాస్ తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి జన్మదినం సందర్బంగా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో కల్లూరు వీకర్ సెక్షన్ కాలనీ నందు గల పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి పంపిణి చేయడం జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలో ఎప్పుడు ముందుంటామని పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేయడం దా ్వరా చాల ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆఫీస్ రియాజుద్దీన్, ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ట్రేజరర్, డి లక్ష్మీకాంతరెడ్డి 26వ వార్డు కార్పొరేటర్ శ్రీధర్‌రెడ్డి, షరీఫ్ బాష, ఖాదర్‌బాష, మెహబూబ్ బాషలు పాల్గొన్నారు.

## రెండోసారి అధికారం వైసిపిదే

:-సంక్షేమ పథకాలతో ప్రజల కళ్ళల్లో ఆనందం

:-వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి



**పెద్దకడబూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** వైసిపి పార్టీకి రెండోసారి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజల కళ్ళలో ఆనందం చూస్తున్నామని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వైసిపి నాలుగున్నరేళ్ళ కాలంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా చేసిందని ఏ ఒక్కరు కూడా సంక్షేమ పథకాలకోసం కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయన్నారు.రాష్ట్రంలో జగనన్న పాలనను ప్రజలు కోరుకుంటున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపిని భారీ మెజార్టీతో రెండోసారి అధికారంలోకి తీసుకువస్తారన్నారు ,గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నట్లు తమదృష్టికి తెలిపారని ఏ కాలనీలో సమస్య ఉన్నా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి,రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిడిఓ ప్రభాకర్,ఎంఆర్ఓ వీరేంద్రగౌడ్,ఏఓ వరప్రసాద్ వివిధ శాఖల అధికారులు,స్థానిక నాయకులు మారెన్న,భీమన్న,నరసప్ప,అళ్ళయ్య, అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద ఘటన దురదృష్టకరం

- మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్,డిసెంబర్27,ప్రభాతవార్త:** ఇటీవల నంద్యాల పట్టణంలోని నూనెపల్లె సమీపంలో గల ఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన ఆటో ప్రమాదం చాలా దురదృష్టకరమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన చెప్పులషాప్ యజమాని ఎగ్బల్‌తోపాటు ఈద్గానగర్‌కు చెందిన ఆటో యజమాని బోయ భాస్కర్‌లు మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం ఇరువురి మృతుల స్వగృహాలకు వెళ్లి వారి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ ఇరు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.అదే విధంగా రానున్న రోజుల్లో వారి వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు.బీసీ వెంట పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,టిప్‌టాప్ కలాం తదితరులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రా కాదు జగన్‌రెడ్డి..రైతుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు

- మోటర్ల రిపేరుకు రూ.లక్షలు వసూలు చేయడం అన్యాయం

- మండలంలోని రైతుల పరిస్థితి దారుణం : టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మాలపల్లి(మంత్రాలయం),డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ఆడుదాం ఆంధ్రా అంటూ నూతన కార్యక్రమం నిర్వహించడం కాదు జగన్‌రెడ్డి మీరు మీ నాయకులురాష్ట్రంలోని రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలోరైతులు సాగుచేసిన మిరప పంటను రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతలు వద్దనుండి ఎత్తిపోతల పథకం మోటర్ల రిపేరు చేయడానికి రూ.లక్షలు వసూలు చేయడం చాలా అన్యాయమన్నారు.మిరప పంటకు రైతులు ఖర్చుచేసిన పెట్టుబడి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.పంట నష్టపోయిన ప్రతిరైతుకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టిడిపిపార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రతిరైతుకు అన్నదాత పథకం కింద రూ.20,000 సహాయం చేస్తామన్నారు.మండలంలో తీవ్ర వర్షా భావ పరిస్థితులు నెలకొనడంతో పంట పొలాలకు సాగునీరు అందకపోవడంతో ఎంఎల్ఏలు గానీ,అధికారులు గానీ స్పందించకపోవడంతో రైతులు తమసొంత నిధులతో రూ.లక్షలు ఖర్చుచేస్తూ పంటలకు నీరు అందిస్తున్నట్లు తెలిపారు.రైతే దేశానికి వెన్నెముక అని అలాంటి రైతును నిర్లక్ష్యం చేస్తే తగినబుద్ధి చెబుతారని పేర్కొన్నారు.అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కటుంబానికి రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,బసలదొడ్డి ఈరన్న,ఎల్లారెడ్డి,గోపాల్‌రెడ్డి,చావడి వెంకటేష్, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,మాలపల్లి చంద్ర,గువ్వల భీమన్న,ఆచారి, అబ్దుల్,పవన్‌కుమార్‌రెడ్డి,బంద్రాల నరసింహులు,పద్మయ్య,కేశన్న,రోగప్ప, శ్రీనివాస్, బొగ్గుల నరసన్న జనసేన నాయకులు యేసేపు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22న ఓటర్ల తుది జాబితా

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు



**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఓటర్ల తుది జాబితా జనవరి 22న ప్రచురించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం స్పెషల్ సమ్మరీ రెవిజన్ 2024 లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా రెవెన్యూ అధికారి కే.మధుసూదన్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్లెయిమ్స్ మరియు డిస్పోజల్స్ డిసెంబర్ 26వ తారీకు పూర్తిచేసి ఓటర్ల తుది జాబితా 2024 వ సంవత్సరం జనవరి 5వ తారీఖున చేయవలసి ఉండేది కానీ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు క్లెయిమ్స్ మరియు డిస్పోజల్స్ 2024వ సంవత్సరం జనవరి 12వ తారీకు పూర్తిచేసి జనవరి 22వ తారీకు నాటికి ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా 2024 సంవత్సరమున జనవరి 22వ తేది పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని, అందుకు గాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని డిఆర్ఓ తెలిపారు. కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఆదోని,ఎమ్మిగనూరు ప్రాంతాలలో కొంతమంది సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లకుండా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకుంటున్నారని డిఆర్ఓకు తెలిపారు, అలాంటి సమస్య ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు బదిలీపై వెళ్ళారని, కొంతమంది కూలీలు పనుల కోసం వలస వెళ్లారని అలాంటి వాటిని గుర్తించాలని పార్టీల ప్రతినిధులు డిఆర్ఓకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, బిజెపి, టిడిపి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి మోసం చేసిన జగన్ - కె.ఇ.శ్యాంబాబు

**పత్తికొండ,డిసెంబర్27,ప్రభాతవార్త:** ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చేపట్టిన పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగుల కోసం ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక దాన్ని విస్మరించి నిరుద్యోగులను మోసం చేశారని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ కె.ఇ.శ్యాంబాబు ఆరోపించారు. బుధవారం పత్తికొండ పట్టణంలో కె.ఇ.శ్యాంబాబు విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అనేకమైన హామీలు వచ్చారని కాని వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తుంగలో తొక్కారన్నారు.కాంట్రాక్ట్,ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోలేదన్నారు.అలాగే గత టీడీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఇస్తున్న నిరుద్యోగ భృతిని ఈ ప్రభుత్వం ఇవ్వకుండా ఆపివేసిందన్నారు.ఈ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగెత్తిపోయారని,నిత్యావసర వస్తువులు ధరలు ఆకాన్నంటుతున్న ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆయన అన్నారు.విద్యుత్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలు ఎడాపెడా పెంచేసి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు.అధికారంలోకి వచ్చాక ఎనిమిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని,ఉద్యోగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పారని,రా ష్ట్రంలో మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల ప్రజలను మోసగించారన్నారు.మద్యం షాపుల్లో జగన్‌బ్రాండ్లు మాత్రమే విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

## రబీపంటకు సాగునీరు అందివ్వలేం

–తెలుగుగంగ, కెసికెనాల్ ఆయకట్టు కింద వరిసాగు మానుకోండి



**బండిఆత్మకూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రబీలో రైతులు వరిపంట సాగుచేయవద్దని కెసి కెనాల్ ఈఈ, డిఈ, వ్యవసాయ సంచాలకులు డిఈ రాజశేఖర్‌లు అన్నారు. ఈసందర ్భంగా డి రాజశేఖర్ రైతులతో మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్‌లో నీటి నిల్వలేనందున రబీలో వేసిన వరిపంటకు సాగునీరు అందివ్వలేమని రైతులు వరిపంటను సాగుచేయవద్దని తెలిపారు. సాగుచేసిన యేడల ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారం, పంటల భీమా రైతులకు వర్తించవని తెలిపారు. బోరు వసతి ఉన్న రైతులు మాత్రమే అరుతడి పంటలు సాగుచేసుకోవాలని వరిపంట సాగుచేయవద్దని కోరారు. కెసికెనాల్ ఈఈ రైతులతో మాట్లాడుతూ కెసికెనాల్ ఆయకట్టు కింద ఉన్న పొలాలకు సాగునీరు అందివ్వలేమన్నారు. కెసికెనాల్ కట్ట వెంట విద్యుత్ మోటార్లతో అయిల్ ఇంజన్లతో నీరు ఇవ్వలేమని మోటార్ల నీటిని పొలాలకు తీసుకెళ్లారాదన్నారు. పార్నపల్లె, ఈర్నపాడు గ్రామ రైతులకు చెప్పారు. ఈయన వెంట ఏఓ స్వాతి, విఏఏలు, నీటిపారుదలశాఖ సిబ్బంది, రైతులు పిట్టం నాగవర్ధన్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## మరికాంభదేవి దేవర ఉత్సవాల్లో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి



**కౌతాళంరూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త;** మండలంలోని బంటకుంట గ్రామంలో వెలిసిన మరికాంబదేవి దేవర మహోత్సవంలో బుధవారం మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామ నాయకులు టీడీపీ ఇన్‌చార్జికి ఘన స్వాగతం పలికారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పదేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, నీలకంఠరెడ్డి, రమేష్‌గౌడ్, వెంకటరెడ్డి, డాక్టర్ రాజానంద్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, మైనార్టీ జిల్లా కార్యదర్శి రహమాన్, శివప్పగౌడ్, కావలి ఈరప్ప, నరసప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ జెఎన్-I పరీక్షా కేంద్రాలు ప్రారంభం



**కర్నూలు అర్బన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్ 1 విభాగం, పిడియాట్రిక్ మెడికల్ విభాగం ఓపీ 9 విభాగాలలో కోవిడ్ పరీక్ష కేంద్రాలను ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి రంగారెడ్డి తెలిపారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఇదివరకే జిజిహెచ్ అసుపత్రిలో మూడు దఫాలుగా కోవిడ్ సేవలందిచామని తెలిపారు. ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్-1 విభాగంలో 45 పడకల విభాగాన్ని సిద్ధం చేసి అందుబాటులోకి తెచ్చామని అందులో వెంటిలెటర్స్ మరియు అక్సిజన్ ఫోర్స్ సిద్ధం చేశామని తెలిపారు. మూడు చోట్ల కోవిడ్ జెఎన్ -1 టెస్టులను పిడియాట్రిక్, మెడికల్ విభాగం, ఓపీః93 ఎఫ్ఎంసి కోవిడ్ జెఎన్-1 విభాగాల్లో ఆర్‌టిపిసిఆర్ టెస్టులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. బుధవారం 100 మంది పెషెంట్లకు ఆర్‌టిపిసిఆర్ టెస్టులు చేసినట్లు తెలిపారు. కోవిడ్ కేసుల నుంచి ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, కోవిడ్ నోడల్ అఫీసర్ డా.మహేశ్వర్‌రెడ్డి, హెచ్ఓడిస్ విజయానందబాబు, డా.దామం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెండి పంచపాత్రలు బహుకరణ



**మహానంది, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంధీశ్వరునికి అభిషేకం నిర్వహించేందుకు పంచపాత్రలను బహుకరణగా దాత ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన హరికృష్ణ, పద్మజ దంపతులు సుమారు రూ.40 వేలు విలువైన నాలుగు వెండి పంచపాత్రలు, ఒక వెండి చెంబు భక్తితో సమర్పించినట్లు ఆలయ పండితులు రవిశంకర్ అవధాని చెప్పారు. ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వెండి వస్తువులు అందజేశారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించడానికే గడప-గడపకు మన ప్రభుత్వం : ఎంఎల్ఏ



**మంత్రాలయం,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని రామచంద్రనగర్‌లో కాచాపురం సర్పంచ్ జయమ్మతోకలిసి గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంటిస్థలాలు మంజూరు కాలేదని ప్రజలు ఎంఎల్ఏ దృష్టికి తెలిపారు.త్వరలోనే రెండవ విడతలో అందరికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.సిసిరోడ్లు,డ్రైనేజీలు లేవని ప్రజలు ఎంఎల్ఏకు తెలిపారు.త్వరలోనే మీరు చెపి ్పన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.జనవరి నెలనుండి రూ.3వేలు పింఛన్ ఇస్తున్నట్లు ఎంఎల్ఏ పేర్కొన్నారు.ప్రజలు తెలియజేసిన సమస్యలను తక్షణమే పరిష్కరి ంచాలని సంబంధిత అధికారులకు ఎంఎల్ఏ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,శీను,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,సర్పంచ్ భీమయ్య,ఎంపిడిఓ మణిమంజరి,మల్లికార్జున, వైస్ఎంపిపి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఎన్నికల అధికారిని కలిసిన మాజీ ఎమ్మెల్యే లబ్బి



**నందికొట్కూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎన్నిక ప్రధాన అధికారి ముకేష్‌కుమార్‌మీనాను నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అమరావతిలోని వెలగపూడి సచివాలయంలోని ఎన్నికల కమీషన్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలపై చర్చించినట్లుగా తెలిసింది. అనంతరం హోంమంత్రి తానేటి వనితతో తాడుపల్లిలోని ఓ హోటలులో వైసిపి ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ స్మఋతివనం ఆవిష్కరణ కార్యక్రమం అన్ని జిల్లాలోని ఎస్సీ నియోజకవర్గాలో చేపట్టాలని చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడమే లక్ష్యం

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు,డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులను జాతీయ స్థాయిలో గుర్ ్తంపు సాధిచడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇక్కడ నిర్వహిస్తున్న క్రీడలను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే నిలిచే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో ఉండే క్రీడా కారుల ప్రతిభను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లేందుకే ఈ క్రీడలను ఏర్పాటు చేశారన్నారు. మండల స్థాయి నుంచి తాలుకా,జిల్లా స్థాయిలో ఎంపిక అయిన క్రీడాకారులకు నగదు ప్రోత్సా హకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికలపాడు సర్పంచ్ లతమ్మ,వైసీపీ నాయకులు నరసింహరెడ్డి,భాస్కరరెడ్డి,మక్బుల్‌భాష,రాముడు,సింగిల్‌విండో చైర్మన్ ఎల్లారెడ్డి,సుంకన్న,చికెన్ మౌలాలి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**వెలుగోడు,డిసెంబర్ 27,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వ హాయాంలో అభివృద్ధికుంటు పడిందని, అలాగే అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, రాష్ట్రాభివృద్ధి టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వెలుగోడు ద్వారకా నగర్ కాలనీలో బాబు ష్యూరిటీ-భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరిగి టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కాను ప్రజలు ఓట్లు వేస్తారనే భ్రమలో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని, వైకాపా ప్రభుత్వంలో అరాచకాలు,ధౌర్జన్యాలు,అక్రమ కేసులు తప్ప ఒరిగింది ఏమిలేదని, నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు ఆకాశాన్ని అంటాయని, సామాన్య మానవుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం గ్యారెంటీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు డా.జాకీర్‌హుస్సేన్, అమీర్ హొంజా, శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ సలాం, రఘుస్వామిరెడ్డి,భాస్కర్‌రెడ్డి, ఇంతియాజ్, రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో డిఎఫ్ఓ పూజలు



**మహానంది, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం నంద్యాల డిఎఫ్ఓ వినిత్ కుమార్ కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. వారి వెంట డిప్యూటి రేంజ్ అఫీసర్ హైమావతి ఎఫ్‌డిఓ ప్రతాప్ తదితరులున్నారు.